# సూర్య

www.suryaa.com

## ఎన్టీఆర్ - కృష్ణా

శుక్రవారం 21 మార్చి 2025 | పేజీలు 8




**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా. 6:23 (శుక్రవారం)
సెహరీ
ఉ. 4:53 (శనివారం)

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌చే..

## 'అమరావతి చిత్ర కళా వీధి' పోస్టర్ ఆవిష్కరణ



వివరాలు 8లో



# అవినీతిమయంగా తహసీల్దార్ కార్యాలయం

- దొరికినంత దోచుకో మిగిలిన అంత దాచుకో...
- కోట్ల రూపాయల అక్రమార్జనకు వీఆర్వోలు పరుగులు

2లో




ప్రతి మట్టి రేణువూ.. వర్షపు చినుకూ

# మన మనుగడకు ఆధారం

- ప్రకృతి వ్యవసాయాన్ని ఓ ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలి
- స్వయం సహాయ సంఘాల మహిళలను ప్రోత్సహించాలి
- శాస్త్రీయ ఫలితాలతో అపోహలను తొలగించండి
- ఖరీఫ్ కార్యాచరణ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: మన మనుగడకు ప్రతి మట్టి రేణువూ.. వర్షపు చినుకూ ఆధారమేనని.. ప్రకృతి వ్యవసాయాన్ని జిల్లాలో ఉద్యమంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన ప్రకృతి వ్యవసాయం-ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళికపై సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రసాయన పురుగు మందులు, ఎరువులు నెమ్మదినెమ్మదిగా మనిషి మిగతా 2లో...



ఇంటికో పారిశ్రామికవేత్త తయారీకి

## సమన్వయంతో పనిచేయాలి

మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయవాడ, మార్చి 20, మేజర్ న్యూస్ : ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త సాధనకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్లు, మేనేజర్లతో రెండు రోజులపాటు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో 2

ఎస్సీ వర్గీకరణ చేయడం

## చంద్రబాబుకే సాధ్యం



వివరాలు 3లో...



ప్రాధాన్యత అంశాలపై 3లో

## నివేదికలు అందించాలి

# ఎస్సీ వర్గీకరణ చేయడం చంద్రబాబుకే సాధ్యం



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ చేయడం చంద్రబాబుకే సాధ్యమని శాస్త్రీయమైన పద్ధతిలో వర్గీకరణ చేపట్టి ఎస్సిలలో వున్న అన్ని ఉప కులాలకు న్యాయం జరిగేటట్లు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు కు జాతి యావత్తు రుణపడి ఉంటామని తెలియజేస్తూ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి హర్షం వ్యక్తం చేసారు. మాదిగ కార్పొరేషన్ చైర్పర్సన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి ఆధ్వర్యంలో మాదిగ కార్పొరేషన్ ఆఫీసులో బాబు జగ్జీవన్ రామ్, చంద్రబాబు నాయుడు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఎందుకంటే ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనమం డలిలోను శాసనసభలోను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ బిల్ ఎటువంటి అభ్యంతరాలు లేకుండా ఏకగ్రీవంగా ఆమోదం పొందడంతో శ్రీదేవి ఆనందం వెలిబుచ్చారు. ఎస్సీ వర్గీకరణకు ఆద్యులు నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి మద్దతు తెలిపినందుకు ఆమె వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ జిఎంకే కృష్ణవేణి, పుట్ల రమణ, ఆంజనేయులు, గుంటూరు నుంచి రమేష్, పెదకూరపాడు నుంచి వెంకటేష్, లక్ష్మణ్, ఉండవల్లి నుంచి నవీన్, గుంటూరు ఈడి ఆఫీస్ నుంచి ఇన్చార్జి ఈడి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై హర్షం వ్యక్తం చేసిన ఉండవల్లి శ్రీదేవి



## భీమవరంలో హెచ్ఏపీ డైలీ అవుట్లెట్ ప్రారంభం



**విజయవాడ మేజర్ న్యూస్ :** హట్సన్ ఆగ్రో ప్రొడక్ట్ లిమిటెడ్, భారత దేశపు ప్రముఖ ప్రైవేట్ రంగం డైరీ కంపెనీ భీమవరంలో 4000వ హెచ్ఏపీ డైలీ అవుట్లెట్ ను ప్రారంభించింది. వినియోగదారులకు నేరుగా ఉన్నతమైన నాణ్యత, తాజా డైరీ ఉత్పత్తులను అందచేయడంలో కంపెనీ వారి నిబద్ధతను ఈ ముఖ్యమైన విజయం సూచిస్తోంది. హెచ్ఏపీ డైలీ ఎక్స్‌క్లూజివ్ స్టోర్స్ కంపెనీ యొక్క రీటైల్ విస్తరణ వ్యూహంలో భాగంగా ఉంది. అరుణ్ ఐస్ క్రీమ్లు, ఆరోక్య, హానోబర్ సహావిస్తృత శ్రేణి బ్రాండ్స్‌ను అందిస్తుంది. ఈ స్టోర్స్ ఐస్ క్రీమ్‌లు, తాజాపాలు, పెరుగు, మజ్జిక, పనీర్, యోగర్ట్, చాకొలెట్స్, జ్యూసెస్, వెన్న ఇంకా ఎన్నింటినో విక్రయిస్తుంది. ప్రత్యక్ష వినియోగదారు సేల్ మాత్రమే కాకుండా, తమకు సమీపంలో ఉన్నరీటైల్ అవుట్లెట్స్‌కు కూడా సరఫరా చేస్తాయి.

## పారిశుద్ధ్యంపై కార్యదర్శి పనితీరు ప్రశంసనీయం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య చర్యలను కార్యదర్శి ఎజెవెల్ నరసింహారావు ప్రత్యేక ప్రణాళికతో నిర్వహిస్తున్నారు. గురువారం గుడ్లవల్లేరు గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య చర్యలు, తడిపొడి చెత్తల సేకరణను కార్యదర్శి పర్యవేక్షిస్తుండగా గ్రామ పెద్దలు, ప్రముఖ టిడిపి నాయకులు, మాజీ ఎఎంసి ఛైర్మన్ వల్లభనేని వెంకట్రావు, పంచాయతీ మాజీ సభ్యులు కోలా రాధాకృష్ణ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి దిలీప్ తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బంది కార్యదర్శి నరసింహారావులు ప్రతిరోజూ ఉదయం 5 గంటల నుండే పారిశుద్ధ్య మెరుగుదల కొరకు చేస్తున్న పనితీరును గ్రామ పెద్దలు, నాయకులు ప్రశంసించారు.

## పెట్రోల్ బంకు వద్ద బడ్డీ కొట్టులో గ్యాస్ లీక్

### తృటిలో తప్పిన పెను ప్రమాదం



**గుడివాడ, మేజర్ న్యూస్ :** బేతవోలు పెట్రోల్ బంకు వద్ద బడ్డీ కొట్టులో గ్యాస్ లీక్ కావడంతో గురువారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పెట్రోల్ బంకు సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను అదుపు చేయడంతో పెనుప్రమాదం తప్పింది. హుటాహుటీన వచ్చి మంటలను అదుపు చేశారు. పక్కనే పెట్రోల్ బంకు ఉండడంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురయ్యారు. తక్షణమే స్పందించిన అగ్నిమాపక సిబ్బందికి స్థానికులు ధన్య వాదాలు తెలిపారు. వేసవి ఎండల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని ప్రజలు, వ్యాపార వర్గాలకు అగ్నిమాపక సిబ్బంది సూచనలు చేసారు.



## ప్రాధాన్యత అంశాలపై నివేదికలు అందించాలి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈ నెల 25, 26 తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న నేపథ్యంలో అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ప్రాధాన్యత అంశాలు కలిగిన నివేదికను తక్షణమే సమర్పించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ల సమావేశంలో జిల్లాకు సంబంధించిన ప్రగతి, ప్రధాన సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించేందుకు జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అట్టి సమాచారాన్ని సిద్ధం చేసి వెంటనే అందజేయాలన్నారు. రాబోయే మూడు నెలల్లో జిల్లా పంచాయతీ, మున్సిపల్, ఇరిగేషన్, డ్వామా, గ్రామీణ నీటిపారుదల విభాగం, వ్యవసాయ, మత్స్య, గృహ నిర్మాణం, విద్య, వైద్య ఆరోగ్య తదితర శాఖలు నిర్వహించవలసిన ముఖ్యమైన కార్యాచరణ ప్రణాళికలు సైతం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ కె చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, జెడ్పి డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్, గ్రామీణ నీటిపారుదల విభాగం అధికారి నటరాజన్, రోడ్లు భవనాలు ముఖ్య కార్యనిర్వహణ అధికారి లోకేష్, డిపిఓ జే అరుణ, డీఈవో పీవీజే రామారావు, డీఎస్ఓ వి పార్వతి, హౌసింగ్ పీడీ వెంకట్రావు, ఉద్యాన శాఖ జిల్లా అధికారిణి జె జ్యోతి, ఏపీఎంఐపి పిడి విజయలక్ష్మి, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వలస కార్మికులను ఆదుకోవాలి



**కంచికచర్ల మార్చి 20 మేజర్ న్యూస్ :** పరిటాల పరిధిలో గల క్వారీ లలో పని చేస్తున్న కార్మికులకు కనీస భద్రత రక్షణ చర్యలు చేపట్టాలని సిఐటియు వారు గురువారం డిమాండ్ చేశారు. క్వారీ, క్రషర్ లో పనిచేస్తున్న వలస కార్మికులుకు ఏదో ఒక ప్రమాదానికి గురవుతున్నారని అన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం. మహేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎం. సోమేశ్వరావు మాట్లాడుతూ పరిటాల, దొనబండ క్వారీలలో,, క్రషర్లలో తరుచు జరుగుతున్న ప్రమాదాలను నివారించాలని, చత్తిస్గడ్, ఒడిశా, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చి ఈ ప్రాంతంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస సౌకర్యాలు, ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు రేషన్ కార్డు, ఇళ్ల స్థలాలు లాంటి సదుపాయాలు ఏమీ కూడా అమలు కావడం లేదని వారు అన్నారు. క్వారీలో పనిచేస్తున్న వలస కార్మికులకు రోజువారీ వేతనం 1500 రూపాయలు ఇవ్వాలని, వలస కార్మికుల చట్టం అమలు చేయాలని, క్వారీలో పని చేస్తున్న కార్మికులకి రక్షణ కల్పించాలని, ప్రభుత్వం లేబర్ డిపార్ట్ మెంట్ నుంచి వలస కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, యాజమాన్యంలు వలస కార్మికులను శ్రమ దోపిడి చేస్తున్నాయని శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వటం లో నిర్లక్ష్యం వల్ల కార్మికుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే వలస కార్మికులకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు.






## సామ్‌సంగ్ ఏఐ టీవీలపై అద్భుతమైన ఆఫర్లు

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, గుడిపడ్వా, ఉగాదిని వేడుక జరుపుకోవడానికి తమ ప్రత్యేకమైన ఫెస్టివ్ క్యాంపెయిన్‌ను ప్రీమియం ఏఐ పెద్ద స్క్రీన్ టీవీలపై ప్రారంభించింది. ఈ టీవీలలో నియో క్యూఎల్ఈడీ 8కె, నియో క్యూఎల్ఈడీ 4కె, క్యూఎల్ఈడీ. క్రిస్టల్ 4కె యుహెచ్డి టీవీ మోడళ్లు ఉన్నా యి. మార్చి 5 నుండి మార్చి 31 జరిగే ఈ ప్రచారం వినియోగదారులకు వారి గృహ వినోద అనుభవాన్ని ఆధునీకరించటానికి సాటిలేని ఆఫర్‌లను అందిస్తుంది.

## అక్రమ పొగాకు వాణిజ్యాన్ని నిర్మూలించేందుకు తన నిబద్ధతను పునరుద్ఘాటించిన పీఎంఐ



**విజయవాడ మేజర్ న్యూస్ :** 'అక్రమ సిగరెట్లను అడ్డుకోవడం' అనే అంశంపై ఇటీవల జరిగిన సదస్సులో, ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ అక్రమ వాణిజ్య నివారణ ఆసియా పసిఫిక్ అధిపతి రోడ్నీ వాన్ డూరెన్, ఏసీన్ ప్రాంతంలో పొగాకు బ్లాక్ మార్కెట్‌ను ఎదుర్కొనేందుకు సీమాంతర సహకారాన్ని, చట్టాలను కఠినంగా అమలు చేయవలసిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. గత ఏడాది, ఏసీన్ ప్రాంతంలోని ప్రభుత్వాలు, సంబంధిత ఏజెన్సీలు సిగరెట్ బ్లాక్ మార్కెట్‌ను ఎదుర్కొనేందుకు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ పొగాకు నియంత్రణపై మూసాయిదా సమావేశం భారతదేశాన్ని రవాణా కేంద్రంగా, అక్రమ పొగాకు వాణిజ్యానికి కీలక గమ్యస్థానంగా గుర్తించింది. అక్రమ సిగరెట్లు పోర్టులు, విమానాశ్రయాలు, భూ సరిహద్దుల ద్వారా భారతదేశంలోకి అక్రమంగా రవాణా చేయబడతాయని నిఘా నివేదికలు సూచిస్తున్నాయి. ఈ సదస్సులో ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ అక్రమ వాణిజ్య నివారణ ఆసియా పసిఫిక్ అధిపతి రోడ్నీ వాన్ డూరెన్ మాట్లాడుతూ, అక్రమ వాణిజ్యాన్ని ఎదుర్కోవడానికి పీఎంఐ వ్యూహం పరిశోధన, నిఘాను పెంచడం, సప్లయ్ చెయిన్ వ్యవస్థను కాపాడడం, చట్టాన్ని జారీ చేసే సంస్థలతో భాగస్వామ్యం, ప్రజలలో అవగాహన పెంచడంపై దృష్టి పెడుతుంది అని అన్నారు.

### బహిరంగ వేలం నోటీస్

RocNo.211/2022/A1, తేదీ.20.03.2025

జగ్గయ్యపేట పురపాలక సంఘమునకు సంబంధించి ఆర్థిక సం.2025-26 అనగా ది.01.04.2025 నుండి 31.03.2026 వరకు 1) గొర్రెలు మేకలు ఆశీలు వసూలు చేసుకొను గుత్తహక్కు 2) జంతు కబేళాలకు సంబంధించిన ఆశీలు వసూలు చేసుకొను గుత్తహక్కు కొరకు ది:28.03.2025 తేదీ శుక్రవారము ఉ.11:00 గం.లకు పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో కమిషనరు వారిచే నిర్వహించు వేలం పాటలకు సంబంధించి పాటపాడుకొనుటకు దిగువ తెలిపిన విధముగా ధరావత్తు చెల్లించి సాల్వేన్సీ సర్టిఫికేటు దాఖలు పరుచుకొనవలెను. ఆస్తి సాల్వేన్సీ సర్టిఫికేట్ 2025 సంవత్సరమునకు సంబంధించినదై యుండవలెను. సరైనపాట సొమ్మురాని యెడల పాటను వాయిదా వేయుటకు నిలుపుదల చేయుటకు కమిషనర్ వారికి పూర్తి అధికారము కలదు. గతంలో బకాయి పడినవారు పూర్తిబకాయిలు GSTతో కలిపి చెల్లించి బహిరంగ వేలము పాటలో పాల్గొనవచ్చును లేనిచో పాటలో పాల్గొనుటకు అనర్హులు. గజెట్ నెం:04/NTR/2025, ది:06.03.2025వ తేదిలోని నిబంధనలకు లోబడి బహిరంగ వేలము నందు పాల్గొనవలెను. హెచ్చుపాటదారు హెచ్చుపాటతో GST కలిపి చెల్లించవలయును.

| వ నెం | వేలము పాట వివరములు | ధరావత్తు సొమ్ము రూ. | ఆస్తి సాల్వేన్సీ సర్టిఫికేట్ వివరములు |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 1 | గొర్రెలు మేకలు ఆశీలు వసూలు చేసుకొను గుత్తహక్కు | 40,000/- | 1,00,000/- |
| 2 | జంతు కబేళ ఆశీలు వసూలు చేసుకొను గుత్తహక్కు | 20,000/- | 25,000/- |

ఇతర వివరముల కొరకు మున్సిపల్ రెవెన్యూ అధికారి / రెవెన్యూ ఇన్స్పెక్టరు వార్లను కార్యాలయ పనివేళల యందు సంప్రదించవలసినదిగా తెలియచేయుడమైనది.

Jaggayyapet Municipality Jaggayyapet NTR Dt.521175.

కమిషనరు
జగ్గయ్యపేట పురపాలక సంఘం

టు :
ఆఫీసు నోటీసు బోర్డునకు మరియు అన్నీ ప్రభుత్వ కార్యాలయ నోటీసు బోర్డ్ లకు.

నకలు: రెవెన్యూఅధికారి జగ్గయ్యపేట పురపాలక సంఘం వారికి.
నకలు: రెవెన్యూఇన్స్పెక్టరు, జగ్గయ్యపేట పురపాలక సంఘం వారికి పంపుచూ వేలము పాట నిర్వహణ కొరకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తెలియచేయడమైనది.
నకలు: శ్రీయుత ఛైర్ పర్సన్/కమిషనర్ జగ్గయ్యపేట పురపాలక సంఘం వారి టేబులునకు.

## ఏకగ్రీవంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గారపాటి రవికుమార్ ఎన్నిక



**గన్నవరం, మార్చి 20, మేజర్ న్యూస్ :** గన్నవరం బార్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గారపాటి రవికుమార్ ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులుగా ఎల్. వేణు బాబు, జనరల్ సెక్రటరీగా ఆర్. ప్రకాష్ రావు, కోశాధికారిగా ఆర్. విమల్ కుమార్, జాయింట్ సెక్రటరీగా వి.వి.ఎల్.ఎన్. మూర్తి, రిప్రజెంటివ్ గా ఎల్.భాగీరథి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా జీ.సీతారామయ్య, వీరందరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ అధికారి జి.ఎస్.ఆర్ మూర్తి తెలిపారు. నూతన కమిటీ ఎన్నికల్లో ఎన్నికైన అభ్యర్థులకు సీనియర్ న్యాయవాదులు కె.వి.రమణ, ఏ. వెంకటేశ్వరరావు, జె.వెంకట్రావు, వై.ఆర్. శారద, ఎస్.టి.జి నీరజ, జి.ఎస్.ఆర్ మూర్తి, పి శ్రీనివాసరావు, చంద్రశేఖర్ రెడ్డి పలువురు అభినందనలు తెలిపారు.

## శ్రీకొండలమ్మ దేవస్థానం 75 రోజుల హుండీ ఆదాయం రూ.37,89,631లు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో భక్తులు హుండీలలో సమర్పించిన కానుకలను మార్చి 20 వతేదీ గురువారం ఉదయం 10 గంటల నుండి లక్కింపు చేసారు. మచిలీపట్నం రాబర్ట్ సన్ పేట లోని శ్రీ రంగనాయకస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎమ్. సత్యప్రసాద్ బాబు సమక్షములో హుండీలు తెరచి లెక్కింపు నిర్వహించడమైనది. ఈ హుండీ కార్యక్రమంలో ఉయ్యూరు, మచిలీపట్నం సేవ సమితి, దేవదాయ శాఖ అధికారులు, దేవస్థానం సిబ్బంది, వడ్లమన్నాడు ఇండియన్ బ్యాంకు సిబ్బంది సమక్షంలో ఆలయ మండపంలో హుండీ తెరచి లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. 75 రోజులకుగాను రూ.37,89,631లు ఆదాయం వచ్చినదని, అదేవిధంగా శ్రీ కొండలమ్మ దేవస్థానంనకు దత్తత దేవస్థానం అయిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో హుండీ తెరిచి లెక్కింపు జరపగా రూ.68,965లు వచ్చినదని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన ఆర్థిక సాయాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు గురువారం లబ్ధిదారులకు అందజేశారు. ఇబ్రహీంపట్నం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 6 గురు లబ్ధిదారులకు రూ.4,91,781లు మంజూరయ్యాయి. వీటితో పాటు మరో ముగ్గురికి ఎల్.ఓ.సిలుకూడా మంజూరయ్యాయి. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో ఈ సొమ్మును మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందజేశారు. వీటితోపాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సందేశ పత్రాలను కూడా లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, కోలుకున్న విధానం గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రస్తుతం అందిస్తున్న సాయంతో తమకు మరింత భరోసా కల్పించినట్లు అవుతుందన్నారు. కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు కి, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎథిక్స్ కమిటీ చైర్మన్‌గా అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** 2025-26కు ఎథిక్స్ కమిటీ చైర్మన్ అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ నియమితులయ్యారు. గురువారం ఏపీ అసెంబ్లీ కమిటీలను ప్రభుత్వం ప్రకటించింది. అసెంబ్లీ రూల్స్ కమిటీ ఛైర్మనుగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, పిటిషన్ల కమిటీ ఛైర్మనుగా డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, ఎథిక్స్ కమిటీ ఛైర్మన్ మండలి బుద్ధ ప్రసాద్, ప్రివిలేజెస్ కమిటీ ఛైర్మనుగా పితాని సత్యనారాయణ, ప్రభుత్వ హామీల కమిటీ ఛైర్మన్ కామినేని శ్రీనివాసులను నియమించింది. ఈ సందర్భంగా వారికి కూటమి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# బీసీలు తెలుగుదేశం పార్టీకి పట్టుకొమ్మలు

- జగన్మోహన్ రెడ్డి బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారు
- కొండపల్లిలో పోలీసు శాఖ స్థలం బీసీ హాస్టల్ కు ఇవ్వాలి
- మంత్రులు అనితమ్మ, సవితమ్మ ఈ సమస్యపై తక్షణమే దృష్టి పెట్టాలి
- ఎన్టీఆర్ జిల్లాలో బీసీ బాలికలకు ప్రత్యేకంగా హాస్టల్ లేదు
- బీసీ బాలికలకు ప్రత్యేక గురుకుల పాఠశాల కేటాయించాలి



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** బీసీలు తెలుగుదేశం పార్టీకి పట్టుకొమ్మలని, బటన్ నొక్కితే చాలు అని, నా పని అయిపోయిందనే ఉద్దేశ్యంతో మహానుభావుడు, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఏపీ అసెంబ్లీలో పేర్కొన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంక ట కృష్ణప్రసాదు గురువారం ఉదయం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో బీసీ విద్యార్థుల చదువుల కోసం 65 పాఠశాలలను మంజూరు చేయడం జరిగిందన్నారు. తదనంతరం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వాటికి మౌలిక వసతుల కల్పనకు కనీస నిధులు కూడా మంజూరు చేయలేదన్నారు. కొండపల్లిలో బీసీ విద్యార్థులు బాలుర పాత హాస్టల్ లో 480 మంది పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ఇక్కడ 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యాభ్యాసం ఉందన్నారు. ఇక్కడ ఇంకా మౌలిక వసతులు కల్పించాలన్నారు. అదనపు తరగతి గదులు నిర్మించాలన్నారు. ఇక్కడ 8, 9 తరగతులకు కేవలం ఒకే ఒక్క సెక్షన్ ఉందన్నారు. పిల్లలు చాలా ఎక్కువ మంది ఉన్నారన్నారు. వాళ్లందరికీ సరైన సౌకర్యాలు కల్పించలేకపోతున్నామన్నారు. ఇక్కడ అదనపు గదులు, డార్మిటరీ, వంటశాల నిర్మించాలన్నారు. ఈ పాఠశా లలో ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం కల్పించాలని అన్నారు. కొండపల్లిలో బీసీ హాస్టల్ పక్కనే పోలీసు శాఖకు చెందిన స్థలం ఉందన్నారు. దీన్ని బీసీ హాస్టల్ విస్తరణకు కేటాయించాలన్నారు. హోంమంత్రి శాఖ మాత్యులు అనితమ్మ, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు సవితమ్మ ఈ సమస్యపై స్పందించాలన్నారు. బీసీలు తెలుగుదేశం పార్టీకి వెన్నెముక లాంటి వారన్నారు. వారికోసం అక్కడ స్థలాన్ని బీసీల పిల్లల చదువుల కోసం కేటాయించాలన్నారు.ఇదిలా ఉంటే ఎన్టీఆర్ జిల్లాలో బీసీ బాలికలకు ప్రత్యేకంగా వసతి గృహం లేదన్నారు. మైలవరం నియోజకవర్గంలో తక్షణం బీసీ బాలికలకు గురుకుల పాఠశాల మంజూరు చేయాలన్నారు. ఇందుకు అనువైన స్థలం కూడా సిద్ధంగా ఉందన్నారు. ఆయా సమస్యలపై ప్రభుత్వం స్పందించి తక్షణమే చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు.



### 26వ తేదీలోగా కర్మయోగి భారత్ ఆన్లైన్ శిక్షణ పూర్తి చేసుకుని

## ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా పొందాలి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని ఉద్యోగులందరూ ఈనెల 26వ తేదీలోగా కర్మయోగి భారత్ ఆన్లైన్ శిక్షణ పూర్తి చేసుకుని ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా పొందాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అధికారులతో ఐ గాట్ కర్మయోగి భారత్ శిక్షణ కార్యక్రమంపై వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సి ఎఫ్ ఎం ఎస్ గుర్తింపు సంఖ్య కలిగిన ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి ఆన్లైన్ ద్వారా వారి సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలనే ఉద్దేశంతో కర్మయోగి భారత్ ధ్రువీకరణ పత్రం పొందాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. మొదట్లో సీనియర్అధికారులు మాత్రమే కర్మయోగి శిక్షణ పొందారని, తాను కూడా ఇదివరకే శిక్షణ పొందానని, ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా, సమర్థవంతమైన, సేవలందించేందుకు,ఉద్యోగులందరూ శిక్షణ పొందాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు.ఈ విషయమై ప్రతి జిల్లా అధికారి ప్రత్యేక శ్రద్ధ వహించి వారి పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులందరి చేత ఈనెల 26వ తేదీలోగా ఈ ప్రక్రియ పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణలో మూడు కోర్సులు ఉంటాయని, అందులో ఒకటి హార్ట్ ఇన్ గవర్నెన్స్, రెండవది కోడ్ ఆఫ్ కాంటాక్ట్ ఫర్ గవర్నమెంట్ ఎంప్లాయిస్, మూడవది ఓరియంటేషన్ మాడ్యూల్ ఆన్ మిషన్ లైఫ్ కోర్సులు ఉన్నాయన్నారు ఈ మూడు కోర్సులకు సంబంధించిన 3 వీడియోలు మొదట నుండి చివరి వరకు చూసిన తర్వాత వారు అడిగే ప్రశ్నలకు సమాధానం సరిగా చెప్పిన ఎడల ఒక ధ్రువీకరణ పత్రం,విడుదలవుతుందన్నారు ఒక్కొక్క వీడియో 20నిమిషాల పాటు ఉంటుందన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి తొలుత ఐ గాట్ కర్మ యోగి భారత్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని,అందులో సి ఎఫ్ ఎం ఎస్ ఐ డితో అనుసంధానమైన సెల్ ఫోన్ నంబర్తో లాగిన్ ఐ పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ విషయమై సీఎం కలెక్టర్ల కాన్ఫరెన్స్లో సమీక్షిస్తున్నారని ఆలోగా అందరూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, రాష్ట్ర ప్లానింగ్ సొసైటీ సీనియర్ సలహాదారు వెంకటేశ్వర స్వామి, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 23న ఉచిత మెగా వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోండి

**జగ్గయ్యపేట మార్చి 20 మేజర్ న్యూస్ :** పట్టణంలో జిల్లా శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో, పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ విజయవాడ వారి సహకారంతో, జె ఆర్ సి విద్యాసంస్థల వారి సౌజన్యంతో ఈనెల 23వ తేదీన జగ్గయ్యపేట పట్టణంలో జె ఆర్ సి కాలేజ్‌లో నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరంనకు సంబంధించిన పోస్టర్‌ను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ నియోజకవర్గ పరిసర ప్రాంత ప్రజలు ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకరపర్తి సోమేశ్వరరావు, జిల్లా గౌరవధ్యక్షులు పేరూరి నరసింహారావు, జిల్లా అధ్యక్షులు యన్నకుల రాంబాబు, సెక్రటరీ పెనుగొండ రామకృష్ణ, జిల్లా ట్రెజరర్ కంభంపాటి రవి కుమార్, జిల్లా కో ఆర్గనైజర్ పువ్వాడ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## ఐదు ఎకరాల స్థలంలోనే వంద పడకల ఆసుపత్రి నిర్మించాలి



**నందిగామ, మార్చి 20, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వం నందిగామకు కేటాయించిన 100 పడకల ఆసుపత్రిని 5 ఎకరాల స్థలంలోనే నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని శాసనమండలిలో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడారు.గురువారం మాట్లాడుతూ జనాభాకు - వారి ఆరోగ్య సంరక్షణ అవసరాలను దృష్టిలో ఉంచుకొని 100 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు 5 ఎకరాల భూమి అవసరమని మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వారు రూ. 2.5 కోట్లు ప్రత్యేకంగా భూసేకరణకు జీవో 46 ద్వారా మంజూరు చేసి ఉన్నారు. నందిగామ జాతీయ రహదారి 65 తో మిళితమై ఉన్నందున జగ్గయ్యపేట -కంచికచర్ల - మధిర పరిసర ప్రాంతాలు - చుట్టుపక్కల మండలాల గ్రామాల వారు నందిగామలో ఏర్పాటు చేసే 100 పడకల ఆసుపత్రి పై ఆధారపడి ఉంటారు... ఏర్పాటు చేయబోయే ఆసుపత్రి చుట్టుపక్కల అన్ని ప్రాంతాల వారికి అనువైనదిగా ఉండాలి. ప్రభుత్వాలు శాశ్వతం కాదు.. రాజకీయాల కోసం ప్రజలకు అవసరమైన విషయాలలో భిన్నమైన నిర్ణయాలు తీసుకోవటం సరైంది కాదు... గతంలో మేమున్నా - ఈరోజు మీరున్నా - రేపు మేము వచ్చినా లేదా ఇంకెవరు వచ్చినా... ప్రజలకు ఉపయోగపడే 100 పడకల ఆసుపత్రిని నందిగామ ప్రజలకు ఉపయోగపడేలా చేయాలన్నదే మా ఆలోచన అన్నారు.100 పడకల ఆసుపత్రి ఏర్పాటు విషయంలో పంతాలకు, పట్టింపులకు... పోయి నందిగామ ప్రజల భవిష్యత్తును నాశనం చేయొద్దు.గత ప్రభుత్వంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన భూమి విషయంలో అవినీతి జరిగిందని మాట్లాడటం సరైంది కాదు ఎందుకంటే ప్రభుత్వ నిధులు కేటాయించింది కానీ ఆ నిధులను భూ యజమానులకు పేమెంట్ చేయలేదు.అదేవిధంగా ప్రభుత్వ వైద్యారోగ్య శాఖలో మోడల్ తీసుకురావటం కరెక్ట్ కాదు... ప్రభుత్వ వైద్య విధానంలో ప్రైవేటు వారిని తీసుకువస్తే సామాన్య ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతాయి... ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.జాతీయ వైద్య విధానం ప్రకారం వైద్యరోగ్య శాఖపై ప్రభుత్వం ఖర్చు 8% శాతం అయిన పెట్టాలని పాలసీ తెస్తే ఈ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కేవలం ప్రజల వైద్యరోగ్యం 6% శాతం మాత్రమే కేటాయించడం... ప్రజల ఆరోగ్యంపై వారికున్న చిత్తశుద్ధిని తెలియజేస్తుంది.

# నిరుపేదలకు ఆసరాగా సీఎం సహాయనిధి

## శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు



విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్ : సెంట్రల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు అత్యవసర సమయాల్లో ఆసరాగా నిలుస్తోంది అని నియోజకవర్గంలోని 36వ డివిజన్ గడి కళ్యాణి 23603, కొండూరు వెంకట చలపతిరావు 103753, గండికోట చంద్రమోహన్ 1,00,000, కురిటి మల్లేష్ 30000, అంబరవల్లి సుజాత 55007, 29 వ డివిజన్ షేక్ సలీం 52551, తమ్మరపు దుర్గాప్రసాద్ 66240, ముదిన ఈశ్వరరావు 41250 చెక్కులను ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఈరోజు 384404 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ఉండి వైద్యం చేయించుకోలేని వారికి చేయూతనిస్తూ వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో సతమవుతమవుతున్న అభాగ్యుల జీవితాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి వెలుగులు నింపుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజలకు మేలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ముఖ్యమంత్రి మన చంద్రన్న అడిగిన వెంటనే అపన్న హస్తం అందేలా చర్యలు తీసుకుంటున్నారని, ఆర్థిక స్తోమత లేని అనేక మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. లబ్ధిదారులందరూ కూటమి ప్రభుత్వం చేసిన సహాయాన్ని గుర్తించాలని, కష్టాలలో మనకి తోడుగా ఉన్న వారిని మర్చిపోకూడదు అని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతోమందికి సహాయం అందుతుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని, ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమకి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘంటా కృష్ణమోహన్, సింగం వెంకన్న, చలమల శెట్టి శ్రీనివాస్, బోను ప్రసాదు బోన్ సుందరయ్య దీపక్, యంవి. ప్రసాద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## 24న ఛలో పార్లమెంట్ ట్రాన్స్ పోర్ట్ కార్మికులు

నందిగామ, మార్చి 20, మేజర్ న్యూస్: మార్చి 24 ఛలో పార్లమెంట్ ట్రాన్స్ పోర్ట్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ నందిగామ నాయకులు కటారపు గోపాల్ పిలుపు నిచ్చారు. సిఐటియు ఆధ్వర్యంలో గురువారం నందిగామలో పలు ఆటో స్టాండ్ ల వద్ద ఆటో కార్మికులను కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఆటో కార్మికులు నిరస తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కే గోపాల్ మాట్లాడుతూ రవాణా రంగ కార్మికులు రవాణా రంగం రక్షించుకోవటానికి కార్మికుల సమస్యలు పరిష్కారానికై మార్చి 24న చలో పార్లమెంటు ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సమావేశం జయప్రదం చేయాలని కోరారు. రవాణా రంగ కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాఘవ పురం గొల్లమూడి ఆటో స్టాండ్ యూనియన్ నాయకులు. బాబు, పుల్లయ్య, నాగరాజు, జానీ,కిషోర్,రవి,గోపి,వెలిసే రావు,బుల్లబ్బాయి పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ విద్యుత్తు డీఈఈ

గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ : విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం మార్చి 21న డయల్ యువర్ డీఈఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు లో ఓల్టేజి, హై ఓల్టేజీ, స్తంభాలు వాలిపోవడం, తుప్పు పట్టడం, తీగలు వేలాడడం, వ్యవసాయ, ఆక్వా, విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ల సమస్యలతో పాటు ఆ శాఖ పరిధిలోని ప్రతి సమస్యను డీఈఈ జి.బి.శ్రీనివాస రావు దృష్టికి తీసుకురావొచ్చని, గుడ్లవల్లేరు మండలంలోని విద్యుత్ వినియోగదారులు ఫోన్‌నెం.94408 12086 కు డయల్ చేసి సమస్యల పరిష్కార అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కౌతరం విద్యుత్ సబ్ స్టేషన్ ఏఇ ఎస్ఎవిఎస్ వరకుమార్ కోరారు.

# ఎస్సీ వర్గీకరణతో అందరికీ మేలు జరుగుతుంది



నందిగామ, మార్చ్ 20, మేజర్ న్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ చేసిన చంద్రబాబు నాయుడుకి పవన్ కళ్యాణ్‌కి ధన్యవాదాలు మాదగ కులానికి వన్నె తెచ్చిన మందకృష్ణ మాదిగకి ఈ సందర్భంగా ఏపీ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అభినందనలు తెలిపారు. అంతకుముందు ఎస్సీ వర్గీకరణపై ఏక సభ్య కమిషన్ నివేదికను మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ఉభయ సభల ముందు ప్రవేశపెట్టారు. దీనిపై స్వల్పకాలిక చర్చ జరిగింది. అందులోభాగంగా ఈ అంశంపై ఏపీ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడారు.జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఎస్సీలకు సంబంధించిన అనేక పథకాలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ కోసం టీడీపీ మొదటి నుంచీ కట్టుబడి ఉందని తంగిరాల సౌమ్య గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ సమస్య ఎప్పటి నుంచో ఉందని, గతంలో టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడే తాము కేంద్రానికి ఈ మేరకు ప్రతిపాదన చేసి పంపామని సౌమ్య గుర్తుచేశారు. గతంలో మందకృష్ణ మాదిగ చేసిన పోరాటాన్ని గుర్తించి కూటమి ప్రభుత్వం దీనికి అనుకూలంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అలాగే గత ఎన్నికల్లోనూ జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా తాము నిర్ణయం తీసుకుని వెళ్లామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఇప్పుడు ఆ మాట నిలబెట్టుకుంటున్నట్లు తంగిరాల సౌమ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ ద్వారా ఏయే కులాలకు ఎంత మేర రిజర్వేషన్లు వస్తాయో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో వివరించారు. అనంతరం అసెంబ్లీ ఏకసభ్య కమిషన్ రిపోర్టును ఆమోదిస్తూ తీర్మానం చేసింది.



## శానిటేషన్ పనులు పరిశీలించిన కమిషనర్

నందిగామ, మార్చి 20, మేజర్ న్యూస్ : స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ నందిగామ కార్యక్రమంలో భాగంగా నందిగామ మున్సిపల్ కమిషనర్ ఈవి రమణ బాబు గురువారం ఉదయం సైకిల్ పై పట్నంలోని పలు ప్రాంతాల్లో శానిటేషన్ డ్రైనేజీ క్లీనింగ్ చేస్తున్న వర్కర్ల పనితీరును పరిశీలించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ నందిగామ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని, గృహాల్లో ఉన్న తడి పొడి చెత్తను విడివిడిగా శానిటేషన్ సిబ్బందికి అందించాలని, అలాగే తమ గృహాలతో పాటు చుట్టుపక్కల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.

## ఇళ్ళ నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వ అదనపు సహాయం



గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ : ప్రధాన మంత్రి అవాస్ యోజన మన ఇల్లు మన గౌరవం పథకంలో ఇంటి నిర్మాణానికి ఎస్సీ, ఎస్టీ, బిసి లకు అదనపు ఆర్థిక సహాయంను రాష్ట్ర ప్రభుత్వం అందజేసే చర్యలు చేపట్టింది. ఇంటి నిర్మాణ రుణం 180000 లతో పాటు పిఎంఎవై 2.0 లో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల్లో ఎస్టీ వారికి 75000,, ఎస్సీ, బిసిల వారికి 50000 రూపాయలు అదనపు ఆర్థిక సహాయం చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నిర్ణయం తీసుకుందని గుడ్లవల్లేరు మండల హౌసింగ్ ఏఇ (ఇన్చార్జ్) ఎ.సురేంద్ర తెలిపారు. అలాగే పిఎంఏవై 1.0లో లబ్ధిదారులు ఎవరైనా నిర్మాణం వెంటనే అనగా 30 రోజులలో చేసుకునే వారికి కూడా ప్రభుత్వం ఈ ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. ఈ పిఎంఏవై 1.0 లో భాగంగా గుడ్లవల్లేరు మండలంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అందరూ అడిషనల్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ (ఎఎఫ్ఎ) సర్వే నిర్వహించడం జరుగుతుందని, ఈ సర్వే మార్చి 23 లోపు పూర్తి చేసి, పిఎంఏవై 1.0 లో కూడా ఆసక్తి వున్న లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేసే అదనపు ఆర్థిక సహాయం లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో విడతల వారీగా అందేలా చూస్తామని, రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయంను ఎస్సీ, బిసి, ఎస్టీ వర్గాల లబ్ధిదారులు సద్వినియోగ పరుచుకోవాలని ఏఇ సురేంద్ర కోరారు.

# ఒక్కొక్కటిగా సూపర్ సిక్స్ పథకాలను నెరవేరుస్తున్న కూటమి





విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్ : సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో జీవో నెంబర్ 105తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్ చేసుకున్న లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ 2024 ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చే విధంగా 8నెలల ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అనేక హామీలు నెరవేర్చిందని, అందులో ప్రధానమైనటువంటి సమస్యను పరిష్కరించి ఇళ్ల రిజిస్ట్రేషన్లు పూర్తి చేసి పట్టాలు మహిళలకు అందజేయడం జరిగిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని, ఇచ్చిన మాట ప్రకారం అన్నా క్యాంటీన్లను పునః ప్రారంభించామని, మూడువేల రూపాయల పెన్షన్లు 4 వేల రూపాయలు చేశామని, మహిళలకు ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, అమ్మ ఒడి కూడా జూన్ నుండి ఒక ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే కొంతమందికి వారి తల్లి అకౌంట్లో 15 వేల రూపాయల చొప్పున అందిస్తామని, అలాగే ప్రతి ఒక్క మహిళకు ఏడాదికి 18 వేల రూపాయల చొప్పున మే నెల నుండి అందిస్తామని అన్నారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కూడా అతి త్వరలోనే ప్రారంభిస్తామని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తుందన్నారు. ఈరోజు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ పేదవారు బడుగు బలహీన వర్గాల ప్రజలు "ఇది మంచి ప్రభుత్వం" అని అంటున్నారని, అలాగే ఈ సెంట్రల్ నియోజకవర్గంలో గత వైసీపీ పాలనలో అభివృద్ధికి నోచుకోనటువంటి రోడ్లను, నిరుపయోగంగా మారినటువంటి పార్కుల అభివృద్ధికి 130 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నామని, అలాగే ఒకటో తారీకు పెన్షన్లు లబ్ధిదారుల ఇంటికే తీసుకొని వెళ్లి వారి చిరునవ్వుని చూస్తున్నామని, ఈ నియోజకవర్గ శాసనసభ్యులుగా ప్రతి డివిజన్లోని సమస్య పరిష్కరిస్తున్నానని నియోజకవర్గాన్ని ఒక మోడ్రన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దటమే తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కంచి ధన శేఖర్, మాజీ ఏయంసీ డైరెక్టర్ ఘంటా కృష్ణ మోహన్, మల్లేశ్వరరావు,బుగత శ్రీరాములు,కె.రామరాజు, కోలా దుర్గారావు,టీపీబీవో సునీత డబ్ల్యూపీఆర్ యస్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## తాగునీటికి రోడ్డెక్కిన శ్రీకాళహస్తి కాలనీ వాసులు

**గుడివాడ, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి కాలనీ ఏర్పాటు చేసి 20 సం.లు గడిచినా ఇంతవరకు కాలనీలో సరైన మంచినీటి సౌకర్యం లేకపోవడం పాలకులకు, ప్రభుత్వానికి సిగ్గుచేటని సీపీఎం మండల కార్యదర్శి ఆర్సీపీ రెడ్డి పేర్కొన్నారు. కాళహస్తి కాలనీ సచివాలయం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో కాలనీ వాసులు గురువారం తాగునీటి కోసం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆర్సీపీ మాట్లాడుతూ ప్రభుత్వం, అధికారులు ఎప్పటికప్పుడు ట్యాంకర్లతో అరకొరగా నీళ్లు ఇచ్చి పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. పైపులైన్లు వేసిన తర్వాత కూడా నీటి సరఫరా జరగని కారణంగా ప్రజలు వేసవికాలంలో తాగునీటికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లంకా సురేంద్ర, ఆర్ కొండ, ఎం.మంగమ్మ, బి.లక్ష్మి, ఎం.లోకేశ్వరి, భవాని, రంగారావు, వెంకటేశ్వరరావు, క్రీస్తురాజు పాల్గొన్నారు.

## ఆన్లైన్ బెట్టింగ్ వ్యసనాలకు యువత దురంగా ఉండాలి



**గుడివాడ, మేజర్ న్యూస్ :** ఆన్లైన్ బెట్టింగ్ అనేది ఒక వ్యసనమాని ఈ లాంటి బెట్టింగు వల్ల యువత జీవితాలు నాశనం అవుతున్నాయని 1టౌన్ సి.ఐ కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన విలేకర్లుతో మాట్లాడుతూ కృష్ణాజిల్లా ఎస్పి గంగాధర్రావు, గుడివాడ డిఎస్పి ధీరజ్వనీల్ ఆదేశాల మేరకు ఈనెల 22వ తేదీ నుండి జరిగే ఐపీఎల్ మ్యాచ్ల పట్ల యువత తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ వల్ల లక్షలాది రూపాయలు పోగొట్టుకొని అప్పులు అవుతునరన్నారు. వాటిని చెల్లించలేక సెల్ఫీలు తీసుకొని ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతుందన్నారు. ఇలాంటి సమయ్యంలో తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువత ఆన్లైన్ బెట్టింగ్లు ఆడినట్లు ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామాని హెచ్చరించారు.

## గుడివాడలో లక్ష్మి టయోటా నూతన షోరూమ్ ప్రారంభం



**గుడివాడ, మేజర్ న్యూస్ :** ప్రముఖ ఆటోమొబైల్ బ్రాండ్ టయోటా తన నూతన లక్ష్మి టయోటా షోరూమ్ను గుడివాడలో గురువారం ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రాంతీయ రవాణా అధికారి ఎన్వీఎస్ఎస్ శ్రీనివాస్ హాజరై షోరూమ్ను ప్రారంభించారు. స్థానిక ఫైనాన్స్ ప్రతినిధులు, బ్యాంకర్లు, వ్యాపార ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మి టయోటా సీఈఓ రామకృష్ణ మాట్లాడుతూ గుడివాడలో మా కొత్త షోరూమ్ను ప్రారంభించడం మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. టయోటా కస్టమర్లకు ప్రీమియం సేవలను అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాం అని తెలిపారు. సేల్స్ జనరల్ మేనేజర్ రాఘవ ప్రసాద్ మాట్లాడుతూ ఈ కొత్త బ్రాంచ్ ద్వారా గుడివాడలోని టయోటా కస్టమర్లకు మరింత మెరుగైన సేవలు అందించనున్నాము. అత్యాధునిక టయోటా మోడల్స్, టెస్ట్ డ్రైవ్ సదుపాయాలు, ఫైనాన్స్ ఆప్షన్స్, ఉత్తమ ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. టయోటా ప్రీమియం కార్లను ప్రత్యక్షంగా అనుభవించేందుకు గుడివాడ లక్ష్మి టయోటా షోరూమ్ను సందర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పెద్దలు, సిబ్బంది పాల్గొన్నారు.

## బైక్ ఢీ కొని గొర్రెలకాపరి మృతి

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** బైక్ ఢీ కొని గాయలపాలైన గొర్రెలకాపరి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన ఘంటసాలలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు అందించిన వివరాల మేరకు ఘంటసాల రజక పేటకు చెందిన కొడాలి దేవిచంద్రరావు (29) గొర్రెల కాపరిగా పనిచేస్తున్నాడు. బుధవారం కూడా యధావిధిగా గొర్రెలను మేపడానికి వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వస్తుండగా దేవిచంద్రరావును బైక్ ఢీ కొనడంతో తల వెనుక భాగంలో తీవ్ర గాయమైంది. స్థానికులు 108కు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది కుటుంబ సభ్యులు సూచన మేరకు చలపల్లి ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ తీసుకెళ్లాలని సూచించగా ఆసుపత్రికి వెళ్తుండగా మార్గం మధ్యలో మృతి చెందారు. మృతుని దేవిచంద్రరావుకు భార్య, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. మృతుని భార్య భవాని ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఏఏబీఎస్టీఏ దర్బార్లో 30 రోజులు ఇఫ్తార్ విందు ఏర్పాటు



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** హుజూర్ హజరత్ మెహబూబ్ ఏ ఇలాహి ఖ్వాజా సయ్యద్ ముహమ్మద్ నిజాముద్దీన్ ఔలియా వారి లంగర్ షరీఫ్ మహా దివ్య అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహి స్తున్నారు. ఈ మహా దివ్య కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక చక్రవర్తి స్ఫూర్తిప్రదాత గురుదేవులు పీర్ ఓ ముర్షిదహుజూర్ హజరత్ సూఫీ ఖ్వాజా ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బోగ్దాదీ బాబా చీమలపాడు వారి సంపూర్ణ ఆశీస్సులతో ఆస్థాన అతా ఏబాగ్ ఏ సర్కార్ తాజుల్ ఔలియా దర్బార్ జంపని లో నిర్వహిస్తున్నట్లు సజ్జాదా అల్ ఖాద్రియ అతా ముహమ్మద్ నిజాముద్దీన్ నిజామి షా తాజ్ ఖాదరీ సోహార్వర్ది అతా నిజాం బాబా తెలిపారు. జంపని దర్బార్ లో ఉపవాస దీక్ష పరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిజాం బాబా మాట్లాడుతూ దేవుని అనుగ్రహం ఎల్లప్పుడూ ఉన్నప్పటికీ, ఒకరు సాధించగలిగేది అతని కృషి ద్వారానే ఎట్టి పరిస్థితుల్లోనూ పోరాటం లేకుండా ఎవరూ ఏమీ సంపాదించలేరని, ఒకరు తనకు నచ్చునిది, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు సూచించ కూడదు అన్నారు. ఎటువంటి వివక్షత లేకుండా అందరికీ అన్న సంతర్పణ చేయాలి అని, అనుచిత విరుద్ధమైన మార్గాల ద్వారా లభించే జీవనోపాధి కంటే అనుమతించబడిన మార్గాల ద్వారా సంపాదించే ఆహారం గొప్ప ఆధ్యాత్మిక జ్ఞానోదయాన్ని అందిస్తుందని, ప్రార్థన యొక్క ఉద్దేశ్యం స్వీయ-అహంకారాన్ని వదిలించుకోవడమే అన్నారు. అహంకారాన్ని కేంద్రంగా, స్వార్థపూరితంగా ఉండే వ్యక్తి ఆధ్యాత్మికంగా ఏమీ సాధించలేడని, నిజాయితీగల వ్యవహారాలు మాత్రమే శాశ్వత కీర్తికి దారితీస్తాయని, ఒక వ్యక్తి తనని తాను పరులకంటే మంచివాడిగా, భక్తిపరుడిగా భావించినప్పుడు అతను అధమ స్థితి లో ఉంటాడని, అటువంటి వ్యక్తిత్వం భక్తి లో ఆమోద్యదాయకం కాదని డెబ్బై సంవత్సరాల ప్రార్థన కంటే ఆత్మ విమర్శ చేస్కోవడం ఎంతో మేలని నిజాముద్దీన్ ఔలియా వారు బోధించేవారు అన్నారు. శాంతి, ఐక్యత, అబద్ధానికి వ్యతిరేకంగా ప్రతిఘటన, సహనం, అందరి పట్ల నిజాముద్దీన్ ఔలియా వారి దాతృత్వం మానవాళికి దశానిర్దేశాలుగా పనిచేస్తాయి అన్నారు. ఉపవాస దీక్షను ఆచరించే వారికి పోషకమైన ఇఫ్తార్ విందు, కుల, మత, జాతి, వర్గ భేదం లేకుండా అందరికి లంగర్ షరీఫ్ - మహా దివ్య అన్న సంతర్పణ ఘనంగా నిర్వహిస్తున్నట్లు, రంజాన్ మాసం 30 రోజులు ఉపవాస దీక్ష లో ఉన్నవారితో పాటు కుల మత భేదం లేకుండా అందరికి అన్న సమారాధన దైవ కృపతో చేస్తున్నట్లు తెలిపారు.

# వైసీపీ కార్యకర్తలపై అక్రమ కేసులను వ్యతిరేకిస్తూ నిరసనలు



**పెనుగంచిప్రోలు మార్చి 20 మేజర్ న్యూస్ :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి సాక్షిగా కూటమి ప్రభుత్వం అమాయక యువకులు విద్యావంతులపై అక్రమ కేసులు బనాయించడం దారుణమైన సంఘటన వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరావు అన్నారు. వైసీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు వ్యతిరేకిస్తూ పెనుగంచిప్రోలు మండల పార్టీ అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు, వైసీపీ శ్రేణులు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు. గత మూడు రోజుల క్రితం మంగళవారం తెల్లవారుజామున లక్ష్మి తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్ల సందర్భంగా అమ్మవారికి ఆనవాయితీ ప్రకారం పసుపు - కుంకుమలు సమర్పించుటకు అన్ని పార్టీల వారు ప్రభలు కట్టుకొని వస్తుండగా పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ కూడలి సమీపంలో టీడీపి ఐ వైసీపీ వర్గీయలు మధ్యలో ఘర్షణలు జరిగింది. పోలీసువారు ఏకపక్షంగా కేవలం వైసీపీ 30 మంది కార్యకర్తలు పైనే అక్రమంగా హత్యాయత్నం కేసులు (నాన్ బెయిల్) కట్టడం పై పెనుగంచిప్రోలు సత్రం సెంటర్లో బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన తెలిపారు. అనంతరం నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి విజ్ఞాపన పత్రం సమర్పించి శాంతియుతంగా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం వద్దు అంబేద్కర్ రాజ్యాంగం ముద్దు రెడ్ బుక్ రాజ్యాంగంలో రాక్షస పాలన పతాక స్థాయికి చేరింది అని రాష్ట్రంలో అక్రమ కేసులు బనాయింపు తో కూటమి ప్రభుత్వంపై ప్రజలు తిరగబడటానికి సిద్ధంగా ఉన్నారు అని అన్నారు వైసిపి కార్యకర్తలపై అక్రమ కేసులు ఖండిద్దాం, ప్రజాస్వామ్యాన్ని కాపాడదాం. ఎంతో భవిష్యత్తు ఉన్న యువకులను అరెస్టు చేసి జైలుకు పంపించి వారి జీవితాన్ని నాశనం చేయడం కూటమి ప్రభుత్వ పెద్దలకు సంతోషంగా ఉందా అని సూపర్ సిక్స్ అమలు లేదు అక్రమ కేసులకు హద్దే లేదు. సంఘటన సమయంలో రెచ్చగొట్టి రాళ్లు రువ్విన, తెలుగుదేశం నాయకులు కార్యకర్తల పై కేసులు పెట్టడానికి పోలీసులు ఎందుకు భయపడుతున్నారు. పెనుగంచిప్రోలు అమ్మవారి జాతరలో ప్రభల ఊరేగింపులో జరిగిన ఘర్షణలో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదు అని అధికారపార్టీ నాయకులు పోలీసులను అడ్డుపెట్టుకుని కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు.మొత్తం తప్పిందాం వైసిపి వారిదే అన్నట్లుగా అభం శుభం తెలియని యువకులను కేసుల్లో ఇరికించారు.

ఈ దుర్మార్గాన్ని వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాం అని బాధితులకు న్యాయం జరిగేలా పార్టీ చూసుకుంటుందని హామీ ఇచ్చారు అని అన్నారు.అక్రమ కేసుల్లో ఇరుక్కున్న బాధితుల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుంది.వచ్చేది వైసిపి ప్రభుత్వమే, అసలు వడ్డీ కలిపి తిరిగి మీకు ఇస్తాం గుర్తుంచుకోండి అని అన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్రీహరి హత్య కేసు దర్యాప్తు చేయకపోవడం విచారకరం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డలో సంచలనం సృష్టించిన డాక్టర్ కోట శ్రీహరి హత్య కేసు కూటమి ప్రభుత్వంలో కూడా సమగ్ర దర్యాప్తు చేయకపో వడం విచారకరమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం అసెంబ్లీ సమావేశాలలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ వివేకానంద రెడ్డి హత్య తరహాలోనే వైసీపీ ప్రభుత్వంలో 2020 నవంబర్ 27న అవనిగడ్డలో ప్రముఖ వైద్యుడు డాక్టర్ కోట శ్రీహరిరావును దారుణంగా హత్య చేశారని తెలిపారు. ఆయన అప్పటి శాసన సభ్యుడు సిం హాద్రి రమేష్ బాబుకు వ్యాపార భాగస్వామి కూడా అని తెలిపారు. డాక్టర్ శ్రీహరి ఇల్లు అటు ఎమ్మెల్యే ఇంటికి, డీఎస్పీ ఇంటికి సమీపంలో ఉంటుంద న్నారు. కారణాలు ఏవో తెలియదు గానీ వైసీపీ ప్రభుత్వంలో ఆ కేసును దర్యాప్తు చేసిన పరిస్థితి లేదన్నారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య ఏ విధంగా జరిగిందో అదే విధంగా డాక్టర్ శ్రీహరి హత్య జరిగిందని తెలిపారు. దారు ణమైన ఆ హత్య జరిగిన తీరు చూసి అవనిగడ్డ ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని తెలిపారు. రాత్రివేళ ఎవరైనా తలుపు తడితే భయపడే పరిస్థితి నెలకొందన్నారు. వివేకానంద రెడ్డి హత్య కేసు దర్యాప్తు కోసం వారి కుమార్తె డాక్టర్ సునీత పోరాడినా, డాక్టర్ శ్రీహరి కుటుంబ సభ్యులు పోరాడే పరిస్థితి లేక ఎన్నికలు అయ్యే వరకూ బయటకు వచ్చి తమకు ఈ అన్యాయం జరిగిందని చెప్పే పరిస్థితి వైసీపీ ప్రభుత్వంలో లేకుండా పోయిందన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి నేటి ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ అవనిగడ్డ వచ్చిన సమయంలో ఆయనకు నియోజకవర్గ ప్రజలు ప్లకార్డులు పట్టుకొని చూపుతూ డాక్టర్ కోట శ్రీహరి హత్య కేసు విచారణ చేయించాలని నినాదాలు చేయటంతో నాటి ఎన్నికల ప్రచార సభలో జనసేనాని పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి డాక్టర్ కోట శ్రీహరి హత్య కేసు గురించి ప్రసంగించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విచారణ చేయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే డాక్టర్ కోట శ్రీహరి కుమారుడు డాక్టర్ కోట ప్రవీణ్ తనను కలిసి డాక్టర్ శ్రీహరి హత్య కేసు దర్యాప్తు గురించి చెప్పారని తెలిపారు. తాను ఈ కేసు అంశాన్ని తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకొని వెళ్ళగానే, ఆయన వెంటనే స్పందించి సీబీసీఐడీ విచారణకు ఆదేశించారన్నారు. డీజీపీ కూడా సీబీసీఐడీ విచారణ చేయిస్తామని 2024 జులై 30వ తేదీన ప్రకటించి కేసును సీబీసీఐడీకి పంపారని తెలిపారు. ఈ వార్త తెలుసుకుని నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారని, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారని తెలిపారు. అయితే సీబీసీఐడీ వారు ఇప్పటివరకు దర్యాప్తు ప్రారంభించిన పరిస్థితి లేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా డాక్టర్ శ్రీహరి హత్య కేసు విచారణ జరపకపోవటం చాలా విచారకరం అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రకటించిన విధంగా సీబీసీఐడి విచారణ చేపట్టి శ్రీహరి హంతకులను పట్టుకుని నియోజకవర్గ ప్రజలకు భరోసా ఇవ్వాలని కోరారు.

# సిఐఎస్ఎఫ్ సైకిల్ ర్యాలీ టీమ్‌కు ఘన స్వాగతం పలికిన అడిషనల్ ఎస్పీ






**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** దేశంలో అత్యున్నత ప్రమాణాలు గల భద్రతను అందిస్తున్న పారామిలటరీ దళం అయిన కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సిఐ ఎస్ఎఫ్) సైకిల్ ర్యాలీ గురువారం సాయంత్రం జిల్లా కేంద్రం మచిలీపట్నంకు చేరుకుంది. సైకిల్ ర్యాలీ టీమ్ కు జిల్లా అడిషనల్ ఎస్పీ సి.సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బ్యాండ్ మేళంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్ వెలుపల అభినందన సభ ఏర్పాటు చేసి టీమ్ ను ప్రత్యేకంగా అభినందించారు. **సైకిల్ ర్యాలీ నేపథ్యం** భారత దేశంలో ప్రభుత్వ ప్రైవేట్ పారిశ్రామిక భద్రతా దృష్ట్యా 1969 మార్చ్ 10న కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సిఐఎస్ఎఫ్)ను కేంద్ర ప్రభుత్వము ఏర్పాటు చేసింది. 1969 నుండి సుమారు 2 లక్షల పైగా సిఐఎస్ఎఫ్ సిబ్బంది, దేశం నలుమూలలా అంతర్గత పరిరక్షణలో ప్రముఖపాత్ర వహిస్తూ, దేశం మొత్తంలో 25 రాష్ట్రా లలో, 358 పైగా యూనిట్లలో అనునిత్యం కోట్ల మంది ప్రజల సురక్షిత ప్రయాణాలకు, లక్షల కోట్ల ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులను కాపాడుతూ, దేశ శాంతిభద్రతలలో ముఖ్యపాత్ర వహిస్తూ 10.03.2025 నాటికి సిఐఎస్ఎఫ్ గౌరవప్రదంగా తన 55 సుదీర్ఘ వసంతాలు పూర్తి చేసుకుని, 56వ ఏట అడుగుపెడుతున్న సందర్భంగా "సురక్షిత తీరం సమృద్ధి భారత్ " పేరుతో దేశంలో 6వేల కిలోమీటర్లకు పైగా సముద్రపు తీరప్రాంత ప్రజలలో, దేశ భద్రత సమైక్యతను పెంపొందిస్తూ, దేశ, రాష్ట్ర, జిల్లా ప్రజల్ని, కేంద్ర పారిశ్రా మిక భద్రతా సిబ్బందితో మమేకం చేస్తూ సిఐఎస్ఎఫ్ టీమ్ సైకిల్ ర్యాలీను నిర్వహించాలని భావించి ఈ నెల 7న పశ్చిమ బెంగాల్లోని బఖ్ఖలి నుండి తమిళనాడులోని కన్యాకుమారి వరకు సముద్రతీర ప్రాంతం గుండా 60 మంది సభ్యులతో సైకిల్ ర్యాలీను ప్రారం భించారు. భారత దేశంలో అత్యున్నత ప్రమాణాలు గల భద్రతను అందిస్తున్న పారామిలటరీ దళం అయినటువంటి సిఐఎస్ఎఫ్ ఈ మహోన్నత ఆశయం గల సైకిల్ ర్యాలీను నిర్వహించడం, తద్వారా భారతీయ యువతను దేశ భద్రతలో భాగం చేయడంతో పాటు దేశ ఆర్థిక అభివృద్ధి రక్షణలో మన సైనికుల నిబద్ధత, అకుంఠిత దీక్షను పెంపొందించడం. మార్చి 15 నుండి మార్చ్ 24, 2025 వరకు సోంపేట, శ్రీకాకుళం, విశాఖపట్నం, అన్నవరం, అమలాపురం, మచిలీపట్నం, చీరాల, ఒంగోలు కావలి, నాయుడు పేట మీదుగా కన్యాకుమారి వైపు సిఐఎస్ఎఫ్ టీం సైకిల్ ర్యాలీ కొనసా గుతుంది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమాండెంట్లు ప్రిషత్, ప్రభాకర్, అసిస్టెంట్ కమాండెంట్లు జి శ్రీనివాస్, శిఖర్ లోహియా, ఇతర పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమికి గ్రామ గ్రామాన సాభాయాత్రలు నిర్వహించాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** విశ్వాస నామ సంవత్సర శ్రీరామనవమి నాడు జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో అన్ని మండలాలలోని గ్రామాలలో గ్రామ గ్రామాన శ్రీరామ శోభాయాత్ర జరపాలని విశ్వహిందూ పరిషత్ కృష్ణాజిల్లా మఠ మందిర్ సహ ప్రముఖ్ అన్నపరెడ్డి కృష్ణ పిలుపునిచ్చారు మండల పరిధిలోని గుడివాడపాలెం రామాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా కమిటీ అధ్యక్షులు బూగడ శ్రీనాథ్ పిలుపుమేరకు గ్రామ కమిటీలు సమన్వయ పరచుకొని శ్రీరామ శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు శ్రీరామనవమి రోజు ప్రతి ఇంటిదగ్గర శ్రీరాముడు ఆంజనేయస్వామితో కూడిన జెండా ప్రతి ఇంటి మీద ఎగరేసే విధముగా గ్రామ కమిటీలు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఇంటి ఇంటి మీద శ్రీరాముడు ఆంజనేయ స్వామితో కూడిన జండా ప్రతి ఇంటి మీద ఎగరవేయడం శుభ సూచకము అన్నారు గ్రామాలలో ఆదాయం లేని దేవాలయాలకు ధూప దీప నైవేద్యములు లేని ఆలయాలకు ప్రభుత్వమే చొరవ తీసుకొని ప్రత్యేక నిధులు ఏర్పాటు చేయాలని శ్రీరామనవమికి గ్రామాలలో ఉన్న దేవాలయాలకు రంగులు వేయించి రంగు రంగు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించే ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వము తమ భుజస్కందాలపైనే వేసుకోవాలనీ కృష్ణ కోరారు.

## బుధవాడలో ప్రజా చైతన్య యాత్ర



**జగ్గయ్యపేట: మార్చి 20 మేజర్ న్యూస్ :** ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మండలంలోని బూదవాడ గ్రామంలో ఉపాధి హామీ కూలీలు, పంచాయతీ కార్మికులు, ఎస్టీ కాలనీ, ఎస్.సి కాలనీ, రెడ్డినాయక్ తండా గ్రామాల్లో సిపిఎం పార్టీ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యులు ఏం.సోమేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు 8 వారాలుగా పనిచేస్తున్న ఉపాధి హామీ కార్మికులకి డబ్బులు చెల్లించడం లేదు. రోజుకి కనీసం రూ.400లు ఇవ్వాలి. ఉపాధి హామీ కూలీలకు ఆటో సౌకర్యం, టెంటు, వాటర్ సప్లై చేయాలి. ప్రభుత్వం నూతన ఉపాధి హామీ కార్డులు ఇవ్వాలి. పని దినాలు సంఖ్య పెంచాలి. మంచినీటి సదుపాయం కల్పించాలి, ఫ్యాక్టరీల్లో స్థానిక యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి, వరదల కారణంగా పాడైపోయిన రెడ్డి నాయక్ తండ, బుదవాడ వెళ్లే రోడ్డు బాగు చేయాలి. వరదల్లో నష్టపోయిన ఇళ్లకు, రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలి. పంచాయతీ కార్మికులకి ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలి. పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 21 వేలు ఇవ్వాలి. బిల్డింగ్ కార్మికులకు సంక్షేమ బోర్డు పునఃరుదించాలి. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జగ్గయ్యపేట సిపిఎం మండల నాయకులు కోట. కృష్ణ, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అపరాల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్



**తోట్లవల్లూరు, మేజర్ న్యూస్ :** తోట్లవల్లూరు మండలం బొద్దపాడు గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద అపరాల కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి, స్థానిక గ్రామ సర్పంచ్ మూడే శివశంకరరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరాలు పండించిన రైతులకు బయట మార్కెట్లో గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతుసేవ కేంద్రాల ద్వారా గిట్టుబాటు ధర కల్పించేందుకు ఈ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మినుములు క్వింటా లు రూ.7,400 లు, పెసలు రూ.8,682ల వంతున కొనుగోలు చేసేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తోట్లవల్లూరు మండల పరిధిలోని రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాన్ని సద్వినియోగ పరచుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సదుపాయం వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ సెంటర్ ఇంచార్జ్ నాగార్జున, ఉప సర్పంచ్ కే.శివ శంకర్, గ్రామపంచాయతీ సభ్యులు శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, పాలకేంద్రం అధ్యక్షులు వసంత్ కుమార్, వెంకటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ యశ్వంత్ కుమార్, డీ.సీ.ఎం.స్ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.




## మొండి బకాయిలు తక్షణమే చెల్లించాలి

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** మొండి బకాయిలు తక్షణమే చెల్లించాలని సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి కోరారు. గురువారం చల్లపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ కృష్ణకుమారి మీడియాతో మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి పన్నులు, కుళాయి ఫీజులు తక్షణమే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. నెలాఖరు లోపు నూరు శాతం పన్ను వసూలు లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో లైట్లు వేయాలన్నా పన్నుల ద్వారా వచ్చే ఆదాయమే ప్రధానం అన్నారు. పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్రరావు మాట్లాడుతూ జిల్లాలో చల్లపల్లిలోనే అత్యధిక పన్ను బకాయిలు ఉన్నాయన్నారు. మొండి బకాయిలపై తాము పంచాయతీ ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకోకముందే బకాయిలు పడిన వాళ్ళు నెలాఖరులోపు తమ సిబ్బందికి చెల్లించి అభివృద్ధికి సహకరించగలరని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయ కార్యదర్శి ఎం.ఎన్.వీ తిరుమలేశ్, బిల్లు కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

### అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నా....
## ఆరోపణలు వాస్తవం కాదు



**పమిడిముక్కల మార్చి 20 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండల పరిషత్ అధ్యక్షురాలిగా బాధ్యత చేపట్టిన నాటి నుండి అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నానని ఎంపీపీ కాసాని వేద సుప్రజ పేర్కొన్నారు. గురువారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండల పరిషత్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు నిధుల కేటాయింపు జరుగుతోందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సమన్వయంతో పని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కొంతమంది ఎంపీటీసీ సభ్యులు తమ స్వార్థం కోసం తనపై అసత్య ఆరోపణలు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను కూడా ఎంపిటిసి సభ్యురాలుగా సభలో ప్రవేశించారని మిగిలిన ఎంపిటిసి సభ్యురాలిగానే మండల పరిషత్ కు వచ్చానని, తనకు ఇచ్చినట్లే మిగిలిన సభ్యులకు కూడా అదే విధంగా గౌరవించమని అధికారులకు తెలుపుతే చెప్పానన్నారు. ఎంపిటిసి సభ్యులు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. తాను ఎప్పుడు మండల పరిషత్ కార్యాలయంలో అందుబాటులోనే ఉంటానని, ఏ సమస్యకైనా కూర్చుని మాట్లాడి పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మండల పరిషత్ ఉద్యోగులు ఎంబుక్కులను తమ ఇంటికి తీసుకువచ్చి సంతకాలు చేయించుకుంటున్నారనే ఆరోపణలు వాస్తవం కాదన్నారు. కొంతమందికి సంతకాలు పెట్టి మరికొందరికి తాను చేయడం లేదనే విషయంలో ఎటువంటి వాస్తవం లేదని ఆమె స్పష్టం చేశారు. అవినీతికి తావు లేకుండా పరిపాలన సాగిస్తున్నానని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే మండల అభివృద్ధి సాధ్యం అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని ఎంపీపీ సుప్రజ స్పష్టం చేశారు.

# యువ గేమర్లకు గోల్డెన్ చాన్స్

### ఐక్యూ సీజీఓ కోసం దరఖాస్తుల ఆహ్వానం

### రూ.10 లక్షల భారీ పారితోషికం

**విజయవాడ, మార్చి 20, మేజర్ న్యూస్ :** యువ గేమర్లకు ఇది గోల్డెన్ చాన్స్ అని చెప్పవచ్చు. హై-పర్ఫార్మెన్స్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ 2025 సంవత్సరానికి తన చీఫ్ గేమింగ్ ఆఫీసర్ (సీజీఓ) కోసం వెతుకుతుంది. ఈ సందర్భంగా ఐక్యూ సీఈఓ నిపున్ మర్యా మాట్లాడుతూ యువ గేమర్లకు ఇది గొప్ప అవకాశం అన్నారు. ఈ అవకాశం పొందాలంటే గేమింగ్ పై అభిరుచి, 25 ఏళ్ల లోపు ఉండాలన్నారు. ఈ చీఫ్ గేమింగ్ ఆఫీసర్ బాధ్యతలలో ప్రధానంగా ఐక్యూ కొత్త స్మార్ట్‌ఫోన్ల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం, బ్రాండ్ ఈస్పోర్ట్ వ్యూహాన్ని నడిపించడం, భారతదేశంలోని టాప్ ఈస్పోర్ట్ గేమర్లతో చురుకుగా వ్యవహరించడం ఉన్నాయన్నారు. ఈ రోల్ ద్వారా సీజీఓ ఐక్యూ తాజా ఉత్పత్తులకు యాక్సెస్ పొందే అవకాశం ఉంటుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరిగే ప్రముఖ గేమింగ్ ఈవెంట్లలో బ్రాండ్‌కు ప్రాతినిధ్యం వహించనున్నారని తెలిపారు. ఐక్యూ చీఫ్ గేమింగ్ ఆఫీసర్ నాయకత్వ బృందంతో కలిసి పని చేస్తూ.. గేమింగ్ కమ్యూనిటీతో అనుసంధానం చేసి గేమ్‌ప్లే, గేమింగ్ స్టైల్, ప్రదర్శన, గేమ్ విశ్లేషణలపై విలువైన సమాచారాన్ని పంచుకునే అవకాశం పొందుతారన్నారు. ఐక్యూ తన సీజీఓకి రూ.10 లక్షలు అందిస్తుందని పేర్కొన్నారు. యువ గేమింగ్ అభిమానులు ఐక్యూ అధికారిక వెబ్‌సైట్ (www.iqoo.com/in/activity/cgo) ద్వారా మార్చి 30, 2025 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. భారతదేశ గేమింగ్ కమ్యూనిటీ శక్తిని నమ్ముతున్నామన్నారు. మా గత సీజీఓకు అద్భుతమైన స్పందన వచ్చిందన్నారు. మా కమ్యూనిటీ నుంచి అనేక అభ్యర్థనలు వచ్చిన తర్వాత దీన్ని తిరిగి ప్రారంభించాల్సిందేనని నిశ్చయించామన్నారు. ఐక్యూలో యువ గేమింగ్ అభిమానులను ఈస్పోర్ట్స్ పరిశ్రమలో ప్రవేశించేలా చేయడానికి, భారతదేశంలో మొబైల్ గేమింగ్ భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. ఈ సీజీఓ ప్రోగ్రామ్ ద్వారా తమ అభిరుచిని వృత్తిగా మార్చుకునే అవకాశాలు అందిస్తూ, మా గేమింగ్ విజన్‌లో భాగస్వామ్యం కల్పిస్తున్నామని తెలిపారు. భారతదేశంలో గేమింగ్ వేగంగా విస్తరిస్తుందన్నారు. ఐక్యూ సీజీఓ 2.0తో గేమింగ్ భవిష్యత్తును నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నారు. భారతదేశంలోని గేమర్ల సంఖ్య 2018 నుంచి 2024 వరకు ఏడాదికి 14.6 శాతం పెరుగుదల నమోదు చేసుకుందన్నారు.

ఐఎంఏఆర్సీ నివేదిక ప్రకారం.. 2024 నాటికి భారతదేశంలో గేమర్ల సంఖ్య సుమారు 48 కోట్లకు చేరుకుందన్నారు. 2023లో ఈ సంఖ్య 43.9 కోట్లు గా ఉందన్నారు. ఈ సీజీఓ ద్వారా వేగంగా అభివృద్ధి చెందుతున్న గేమింగ్ కమ్యూనిటీతో మరింత అనుసంధానం కల్పించడంతో పాటు గేమింగ్ వినూత్నతను ప్రోత్సహించి, యువ గేమింగ్ అభిమానులకు భారతదేశ మొబైల్ గేమింగ్ భవిష్యత్తును తీర్చిదిద్దే అవకాశం కల్పిస్తుందని తెలిపారు. ఐక్యూ ఇటీవల భారతదేశంలోని టాప్ సెవెన్ గేమింగ్ స్టార్లు.. డ్యానమో గేమింగ్, గేమర్ ఫ్లీట్, మోర్టల్, పాయల్ గేమింగ్, స్కౌట్, శ్రీమన్ లెజెండ్, అన్ గ్రాడ్యుయేట్ గేమర్ లతో కలిసి మొబైల్ గేమింగ్‌లో అతిపెద్ద కో-క్రియేషన్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ ప్రముఖ గేమర్లు ఐక్యూ గేమింగ్ స్మార్ట్‌ఫోన్లను పరీక్షించి, రియల్-టైమ్ ఫీడ్‌బ్యాక్ అందిస్తూ, ఈ డివైస్‌లను ప్రామాణీకరిస్తున్నారని తెలిపారు. డిసెంబర్ 2024లో ఐక్యూ 6 టాప్ బీజీఎంఐ ఈస్పోర్ట్స్ టీమ్‌లు, 100కి పైగా గేమర్లతో భాగస్వామ్యం ఏర్పరచుకుని, భారతదేశంలో ఈస్పోర్ట్స్ విప్లవాన్ని మరింత ముందుకు తీసుకెళ్లనున్నామని తెలిపారు.

# వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడంలో భాగస్వాములు కండి..



**గుక్కెడు చల్లటి నీరు అందించి దాహార్తిని తీర్చండి..**
**శిరీష్మ ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకం..**
**దాతల సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం..**
**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** వేసవిలో గుక్కెడు చల్లటి త్రాగు నీరుని అందించే పుణ్య కార్యక్రమం ప్రతి ఒక్కరూ భాగస్వాములై ప్రజల దాహార్తి తీర్చేందుకు ముందుకు రావాలని చలసాని శిరీష్మ కుటుంభ్యుల సేవలను స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని దాతల సహకారంతో జిల్లా వ్యాప్తంగా చలి వేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు చల్లటి నీరు, మజ్జిగ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. చలసాని శిరీష్మ జ్ఞాపకార్థం కుటుంభ్యుల ఆధ్వర్యంలో స్థానిక రాఘవయ్య పార్కు సమీపంలో ఏర్పాటు చేసిన ఉచిత త్రాగునీరు ఆర్వో ప్లాంట్, వైద్య శిబిరాలను గురువారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉన్నయాని వాతావారణ శాఖ అధికారులు సూచిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు దాహార్తిని తీర్చడంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమన్నారు. రాజధానికి కేంద్ర బిందువైన విజయవాడ నగరానికి నిత్యం అనేక ప్రాంతాల నుండి వేలాదిమంది ప్రజలు విచ్చేస్తారన్నారు. వేసవి ప్రజలకు గుక్కెడు చల్లటి త్రాగునీరు అందించడం మంచి పుణ్య కార్యక్రమం అవుతుందన్నారు. త్రాగునీరు అందించేందుకు పెద్దగా ఖర్చు చేయాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరూ వారి ఇల్లు లేదా వ్యాపార సంస్థ వద్ద మట్టి కుండలను, కూలింగ్ టిన్నులను ఏర్పాటు చేసుకుని దాహంతో ఉన్న వారికి చల్లటి నీరు మజ్జిగలను పంపిణీ చేయాలని ఇది ఎంతో పుణ్య కార్యక్రమం అని కలెక్టర్ తెలిపారు. వేసవి వేడిని దృష్టిలో పెట్టుకుని ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలు, ఆవాసా గ్రామలలో సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకాలు, రక్షిత నీటి సరఫరా పథకాలు, పంపింగ్ పథకాలు, చేతిపంపులు ఉన్నాయని వీటికి అవసరమైన మరమత్తులు చేసి పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావడం ద్వారా ఇబ్బందులు అధిగమించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ ఆర్వో ప్లాంట్స్ ద్వారా ప్రజలకు త్రాగునీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. నీటి ఎద్దడి ఉన్న ఆవాసాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. ప్రజలకే కాదు పశుపక్ష్యాదులకూ కూడా తాగునీటికి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. బస్టాండ్లు, ఆసుపత్రులు, రహదారుల కూడళ్లు తదితర ప్రదేశాల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నామని ఇందుకు అవసరమైతే దాతల సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించామన్నారు. చలివేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే దాతలకు జిల్లా యంత్రాంగం పక్షాన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రజలు ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో సిబ్బందికి అవగాహన కల్పించడంతో పాటు వడదెబ్బ బాధితులకు తక్షణ చికిత్స అందించేలా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

ఏపిఎన్‌జివో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. విద్యా సాగర్ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు అనేక చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. చలివేంద్రాలు ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలన్న జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు నగరంలోని రద్దీ ప్రాంతాలలో ఏపిఎన్‌జివో అసోసియేషన్ పక్ష్యాన చలివేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న శిరీష్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగరంలోని ప్రధాన వ్యాపార కూడలి ప్రాతంలో రక్షిత మంచి నీటి పథకాన్ని ఏర్పాటు చేసి చల్లటి త్రాగునీటి మజ్జిగను పంపిణీ చేయడం ఆదర్శప్రాయంగా నిలుస్తుందన్నారు.

చలసాని శిరీష్మ తండ్రి వాటర్ ప్లాంట్ నిర్వహకులు చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలలో శిరీష్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరును అందించాలనే లక్ష్యంతో రక్షిత మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేసి 24 గంటలు చల్లటి త్రాగునీటిని అందజేస్తున్నామన్నారు. నిరుపేదలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి అవసరమైన మందులను సరఫరా చేయడం జరిగిందన్నారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పు గోదావరి, కమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో గిరిజనలకు అవసరమైన పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

ప్రారంభ కార్యక్రమంలో ప్రముఖ వైద్య నిపుణులు డా. రామ శేషయ్య, సామాజిక విశ్లేషకులు టి. లక్ష్మీనారాయణ, సామంతపూడి చైతన్య, ఎన్.నారాయణ, ఏపిఎన్‌జివో నాయకులు డి.సత్యనారాయణ రెడ్డి, పి. రమేష్, సివిఆర్ ప్రసాద్, నజీర్‌రుదీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి ఆహ్వానం





**నందిగామ, మార్చి 20, మేజర్ న్యూస్:** ప్రభుత్వ విప్, నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ని మర్యాదపూర్వకంగా మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి కలిశారు. దుస్సాలువ తో సత్కరించి ఈనెల 24 వ తేదీన జరగనున్న కౌన్సిల్ బడ్జెట్ సమావేశంలో హాజరు కావలసినదిగా కోరారు. అనంతరం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు 17 వ వార్డు పరిధిలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి బోరు మరమ్మతు పనులను, గత ప్రభుత్వ హయాంలో మంచినీరు సరఫరా చేయకుండా నిలుపుదల ( డమ్మీ) చేసిన మంచినీటి పైపులైను మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కొమరగిరి సత్యనారాయణ, కౌన్సిలర్ బాపట్ల సాంబయ్య బూత్ కన్వీనర్ రవితేజ, స్థానికులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ, బీసీ కమ్యూనిటీ హాల్స్ నిర్వహణ బాధ్యత వారికే అప్పగించాలి



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** ఎస్సీ, బీసీ సబ్‌ప్లాన్ల నిధులతో లేదా ఎంపీ నిధులతో లేదా నియోజకవర్గ అభివృద్ధి నిధులతో నిర్మాణాలు చేపట్టిన కమ్యూనిటీ హాల్స్ నిర్వహణ బాధ్యతలను స్థానికులకే కేటాయించాలని తూర్పు నియోజక వర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మున్సిపల్ శాఖా మంత్రి పి.నారాయణ దృష్టికి తీసుకువెళ్ళారు. గురువారం జరిగిన అసెంబ్లీలో ఈ అంశంపై ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ఎస్సీ, బీసీ సబ్‌ప్లాన్ నిధులు, ఎమ్మెల్యే లేక ఎంపీ నియోజకవర్గ నిధులతో ఆ వర్గం వారు ఎక్కువుగా నివసించే ప్రాంతాల్లో నిర్మాణాలు చేసిన కమ్యూనిటీ హాల్స్ నిర్వహణ నిమిత్తం ఆన్‌లైన్‌లో వేలం వేయడం ద్వారా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు ఈ కమ్యూనిటీ హాళ్ల నిర్వహణ బాధ్యతలను దక్కించుకుని ఈ హాళ్ళతో వ్యాపారాలు చేస్తూ వాటిని టెంట్ హౌసులు మాదిరిగా తయారు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల స్థానికులకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో ఆయా నిధులతో నిర్మాణం చేసిన కమ్యూనిటీ హాళ్లను స్థానిక ఎస్సీలు, బీసీలు ఉపయోగించుకునే పరిస్థితులు అక్కడ ఉండటం లేదన్నారు. దాంతో ప్రభుత్వ ఉద్దేశ్యం నెరవేరడం లేదని గుర్తుచేశారు. స్థానిక ఎస్సీ, బీసీలు తమ కుటుంబ అవసరాల నిమిత్తం చేసుకునే వేడుకలకు అందుబాటులో ఉండడం లేదని తెలిపారు. అందువల్ల ఎస్సీ, బీసీ సబ్‌ప్లాన్లతో నిర్మాణం చేసిన కమ్యూనిటీ హాల్స్ నిర్వహణ బాధ్యతలను స్థానికంగా ఉన్న ఆయా వర్గాలతో కమిటీలను ఏర్పాటు చేసి, ఆ హాల్స్ నిర్వహణా బాధ్యతలను ఆ కమిటికే అప్పగించాలని మున్సిపల్ శాఖా మంత్రి పి.నారాయణను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కోరారు. స్థానికంగా ఉండే ఈ హాళ్లను ఆయా వర్గాలవారే వినియోగించుకునేందుకు స్థానిక కమిటీలకు కేటాయించడం ద్వారా నామమాత్రపు ఛార్జీని వసూలు చేస్తూ, స్థానికులకే అందుబాటు లో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని మానిసి పల్ శాఖ మంత్రి నారాయణను విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కోరారు.




## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌చే "అమరావతి చిత్ర కళా వీధి" పోస్టర్ ఆవిష్కరణ

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటితో కలిసి "అమరావతి చిత్ర కళా వీధి" పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగాపవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, ఈ ప్రత్యేకమైన కళా ఉత్సవం ఆంధ్రప్రదేశ్ లోని కళాకారులందరికీ ఒక ఆశాకిరణంలా నిలుస్తుందని అన్నారు. ప్రతిభావంతులైన కళాకారులు వారి కళను ప్రదర్శించడానికి, గుర్తింపు పొందడానికి ఒక వేదికను అందించడంలో తన పూర్తి మద్దతు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. తేజస్వి పోడపాటి మాట్లాడుతూ, సంవత్సరాలుగా విస్మరించబడిన కళాకారులను ప్రోత్సహించడానికి సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక కమిషన్ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం కేవలం ఒక వాగ్దానం మాత్రమే కాదని, కళాకారుల సాధికారతకు ఒక స్పష్టమైన చర్య అని, కళాకారుల సంఘం నుండి అపూర్వమైన స్పందన లభించిందని ఆమె పునరుద్ఘాటించారు. 2025 ఏప్రిల్ 4న రాజమండ్రి, లాలా చెరువు రోడ్డులో జరగనున్న "అమరావతి చిత్ర కళా వీధి" కార్యక్రమం రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేయడం విశేషం. ఇది దేశవ్యాప్తంగా ఉన్న కళాకారులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారి కళాఖండాలను ప్రదర్శించి విక్రయించడానికి, కళాభిమానులతో ప్రత్యక్ష సంభాషణకు అవకాశం కల్పిస్తుంది.

## వికసిత్ పంచాయతీపై అవగాహన



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోనిపోలిశెట్టి పాడు గ్రామంలో గ్రామం లో గురువారం ఎన్ ఐ ఆర్ డి వికసిత్ పంచాయతీ కార్యక్రమం పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎన్ ఐ ఆర్ డి కార్యక్రమం గురించి గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు.కేశినేని శివనాథ్ (చిన్ని ) తిరువూరు శాసన సభ్యులు కొలిక పూడి. శ్రీనివాసరావు ఆదేశాలతోగ్రామం లో వికసిత్ పంచాయతీ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ ప్రతిఇంట్లో ఒకపారిశ్రామికవేత్తఉండాలి అనేగొప్పఆలోచన తో ఎంపీ కేశినేనిచిన్నిమనకుపూర్తి సహకారం అందిస్తున్నారు అన్నారు.ఈ అవకాశం ప్రతి మహిళా ప్రతి నిరుద్యోగ యూవత ఉపయోగించుకోవాలనికోరారు. ఈ కార్యక్రమం లో ఎన్ ఐ ఆర్ డి కోఆర్డినేటర్ సొంగా సంజయ్ వర్మ,సర్పంచ్ చిట్టిబాబు, రాష్ట్ర. మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్యా సీనియర్ యకులు ప్రసాద్ రెడ్డి, సిహెచ్ గణేష్, పెన్నామనేనిశ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999